# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం





## డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ రాజేందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి

వార్తా జూన్ : 12

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని డిఎల్ఎస్ఏ సెక్రటరీ రాజేందర్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీవిద్య టెక్నో జూనియర్ కాలేజ్ నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేందర్ మాట్లాడుతూ మన దేశంలో బాల కార్మిక వ్యవస్థ అనేది ఎక్కువగా ఉన్నదని మన భద్రాద్రి జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువగా బాల కార్మికులు వస్తున్నారని తక్షణమే అన్ని విభాగాలు కలిసి వారిని బాల కార్మికులుగా ఉండిపోకుండా చదువుకునే విధంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. మరి ఎక్కువగా 14 సంవత్సరాల లోపు పిల్లలు బాల కార్మికులుగా ఎక్కడైనా పని చేసినట్లయితే తక్షణమే చైల్డ్ లైన్ విభాగానికి సమాచారం అందించాలని తెలిపారు. ఇది ఒక సాంఘిక దురాచారమని వారి చదువులని హరించి వేసే ప్రక్రియ అని తెలిపారు. ఒక కీలకమైన సామాజిక ఆర్థిక సవాలుగా ఇంకా మిగిలి ఉందని బలవంతపు ఆర్థిక కార్యకలాపాల కారణంగా లక్షలాది మంది పిల్లలు తమ బాల్యాన్ని విద్యకు దూరమై సరైన అభివృద్ధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగం భవన నిర్మాణ సంఘం మరియు ఇటుకల తయారీలో వీరిని ఎక్కువగా వినియోగిస్తున్నారని అన్నారు. మరియు మరొక ముఖ్య అతిధి సిఐ నాగబాబు మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను సమర్థవంతంగా అరికట్టాలంటే కఠినమైన చట్టాలు అమలతో పాటు తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం మరియు బలమైన సామాజిక భద్రత పథకాలు అందించడం ద్వారా అంతమొందించ వచ్చని అన్నారు బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి గాని డయల్ 100 కి గాని ఫోన్ చేసి తెలపాలని కోరారు. తదుపరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తున్నట్టయితే వెంటనే సమాచారం తెలియచేస్తే ప్రత్యక్షంగా నేనే వచ్చి విచారణ చేసి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు అలాగే చట్టాలు చాలా కఠిన తరంగా ఉన్నాయని 20000 నుండి లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుందని తెలిపారు. అలాగే ఏఐడి ఎన్జీవో లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రతి సంవత్సరము ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మికులను గుర్తించి, బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని బాలల శ్రమదోపిడిని అరికట్టి బాలలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరొక ముఖ్య అతిథి ఏరియా హాస్పిటల్ డాక్టర్ గౌరీ ప్రసాద్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మాట్లాడుతూ చిన్న వయసులో పనులు చేపించడం వలన వారి ఇమ్యూనిటీ పవర్ దెబ్బతిని ఎదుగుదల అనేది లోపిస్తుందని చిన్న వయసులో ఎక్కువ బరువులు మోయడం వలన శారీరక సమతుల్యత దెబ్బతింటుందని అనారోగ్యాలు ఎక్కువగా పాలయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ కో ఆర్డినేటర్ వి రాజేష్ మాట్లాడుతూ ఏఐడీ సంస్థ గత మూడు సంవత్సరాలుగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్యంతో భద్రాద్రి కొత్తగూడెంలో బాల కార్మిక వ్యవస్థని నిర్మూలించడానికి తమ వంతు బాధ్యతగా పనిచేస్తుందని అలాగే దీనికి లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం ఎప్పుడూ అందుతుందని తెలిపారు. తమ సంస్థ ద్వారా బాల కార్మిక వ్యవస్థను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమూలంగా నిర్మూలించడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఓ రజిత, మెప్మా టి ఎం సి సుశీల, ఆర్ పి ఇందిరా, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ హైమావతి, భద్రమ్మ, భవన కార్మిక సంఘం ప్రెసిడెంట్ శ్రీను, అంగన్వాడీ టీచర్స్, మెప్మా యూనిట్, డి ఎల్ ఎస్ ఏ బాధ్యులు కోటేష్, భవన నిర్మాణ కార్మిక సంగం సభ్యులు మరియు ఏ ఐ డి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, మోహన్ జ్యోతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రభుత్వ వ్యవస్థపై ప్రభావం.. జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు..

కమాన్ పూర్ : నీలగిరి వార్తాజూన్ 12.

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సేవలపైనే అనేక ప్రభుత్వ కార్యక్రమాలు, కార్యాలయాల నిర్వహణ ఆధారపడి ఉందని జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో వీరి పాత్ర కీలకమైనప్పటికీ, వారి సమస్యల పట్ల తగిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక శాఖల్లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఆలస్యమైనా విధులను నిబద్ధతతో కొనసాగిస్తున్నారని తెలిపారు. సమయానికి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తూ తమ పనులను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చాలా చోట్ల సెలవుల సౌకర్యం లేకుండా పనిచేయాల్సి వస్తుండగా, పని ఒత్తిడి కూడా అధికంగా ఉంటోందన్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, పదోన్నతుల అవకాశాలు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా సేవలందిస్తున్నారని తెలిపారు. పై అధికారుల ఒత్తిడిలోనూ ఉద్యోగులు విధులనే ప్రధానంగా భావించి పనిచేస్తున్నారని, ఇంట్లో చెప్పుకోలేక, బయట చెప్పుకోలేక తమ బాధలను వారే భరిస్తున్నారని అన్నారు. తెలిసి తెలియక తమ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఉద్యోగులను వివిధ కారణాలతో ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలు ఎన్నో చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. కొందరికి వరుసగా మెమోలు జారీ చేసి అనంతరం సస్పెండ్ చేసే పరిస్థితులు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్యాలయంలోనూ అధికారులకు సంబంధించిన కొందరు వ్యక్తులు ఉండి, కార్యాలయంలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తూ ఉంటారని దార మధు ఆరోపించారు. అధికారులు అనుకూలంగా భావించని ఉద్యోగులను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ, తమకు అనుకూలంగా ఉన్న వారిని ప్రత్యేకంగా ప్రోత్సహించే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అలాంటి వారికి విధుల విషయంలో సడలింపులు, సెలవుల విషయంలో వెసులుబాట్లు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక శాఖల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. దీంతో వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా నడవడంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, వారి సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు గుర్తించి సమయానికి జీతాలు చెల్లించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సంక్షేమ చర్యలు చేపట్టడం అవసరమని దార మధు కోరారు. కార్యాలయాల్లో విధులను పక్కనబెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవహరించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు, గౌరవం లభించినప్పుడే ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరుతాయని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని దార మధు హెచ్చరించారు.



ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఉద్యోగుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే సేవల నాణ్యత తగ్గడంతో పాటు వ్యవస్థ క్రమంగా బలహీనపడే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రభుత్వ యంత్రాంగం సజావుగా పనిచేయడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఉపముఖ్యమంత్రి భట్టి గారి సమావేశాన్ని విజయవంతం చేయండి

## - ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

కమాన్ పూంనీలగిరి వార్తా జూన్ 12.



సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది, మెడికల్ పరీక్షలు పూర్తి చేసుకుని నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మంది అభ్యర్థులకు నియామక పత్రాల జారీతో పాటు, మెడికల్ బోర్డు అంశంపై శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఆర్జీ-3 ఓసీ-1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు ఉదయం షిఫ్టు కార్మికులతో ఐఎన్టియుసి నాయకులు యం.ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ సలీం, చంద్రమౌళి, నరేష్ కుమార్, చంద్రయ్య, జంజర్ల తిరుపతి, గంధం శ్రీనివాస్, రవికుమార్ తదితరులతో కలిసి గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో కారుణ్య నియామకాల డిపెండెంట్ ద్వారా ఉద్యోగాలు పొంది మెడికల్ పరీక్షలు పూర్తిచేసి నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మందికి నియామక పత్రాలు జారీతో పాటు మెడికల్ బోర్డు అంశంపై కూడా శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు తదితర కోల్ బెల్ట్ శాసనసభ్యులతో శ్రీరాంపూర్ ఏరియా మంచిర్యాలలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించే భారీ బహిరంగ సమావేశంలో ప్రకటించనున్నారని తెలిపారు. ఈ సభలో 6 గ్యారంటీల అమలు, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, కార్మికుల సొంతింటి కల సాకారం, పెర్క్స్ పై ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు తదితర పెండింగ్ అంశాలపై పరిష్కార దిశకు ఆశాభావం వ్యక్తమవుతుందని అన్నారు. కావున సభను విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక వర్గం, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకావాలని గడ్డం తిరుపతి యాదవ్ కోరారు.

# ప్రభుత్వ బడులను బతికిద్దాం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:

ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకు సంబంధించిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ డిజిటల్ విద్య అమలు చేస్తూ విద్యా బోధనపై ప్రత్యేక శ్రద్ధ వస్తుందని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు నియోజకవర్గంలోని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తి వెంకటేశ్వర్లు,కె.అహల్యదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...




# గట్టుపల్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన హిమబిందు

గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 12 :

గట్టుపల్ మండల నూతన ఎంపీడీవోగా హిమబిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె నిడమనూరు మండలం నుంచి బదిలీపై గట్టుపల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆమెకు స్వాగతం పలికారు. మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని హిమబిందు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ సునీత, మధుసూదన్ రావు, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



# పిడుగుపాటుకు ఎద్దు మృతి

## ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ నియోజకవర్గం, చందంపేట మండలం, చిత్రియాల గ్రామానికి చెందిన రైతు ఉడుతల రాములు తండ్రి: బాలయ్య వారి ఎద్దు నిన్న రాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడటం వల్ల దురదృష్టవశాత్తు మరణించింది. సదరు ఎద్దు విలువ సుమారుగా ?80,000 నుండి ?1,00,000 వరకు ఉంటుంది.వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడే ఎద్దును కోల్పోవడం వల్ల రైతు కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. కాబట్టి, మీరు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరపున అందే నష్టపరిహారం లేదా ఇతర ఆర్థిక సహాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

# జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజుల సెలవులు..

## మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న -సదానందం..

జమ్మికుంట,నీలగిరి వార్తాజూన్ 12..

జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజుల సెలవు ఉన్నందున ఇట్టి విషయాన్ని రైతులు గమనించాలని,తేది: 13. 06. శనివారము రోజున వారాంతపు మార్కెట్ యార్డు కు సెలవు,తేది: 14. 06 ఆదివారము రోజున మార్కెట్ కు సాధారణ సెలవుతేది:15,.06.సోమవారము రోజున అమావాస్య సందర్భముగా మార్కెట్ కు సెలవు ప్రకటించడమైనదని కావున ఇట్టి సందర్భములను పురస్కరించుకొని శనివారము నుండి సోమవారము వరకు వరుసగా మూడు రోజుల పాటు మార్కెట్ యార్డు మూసివేయడం జరుగుతుందని,తిరిగి తేది. 16.,06. మంగళవారము రోజున మార్కెట్ పున:ప్రారంభమవుతుందన్నారు.. కావున ఇట్టి విషయమును రైతు సోదరులు గూడ్స్ ట్రాలీ, ట్రాక్టర్, డ్రైవర్లు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను పైన తెలిపిన సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డు నకు తీసుకువచ్చి ఇబ్బందులు కావద్దని ముందస్తుగా వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న -సదనందం, ఒక ప్రకటనలో తెలిపారు...



# బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఓపెనింగ్

హుజురాబాద్ రూరల్, జూన్ 12నీలగిరి వార్త

హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రొంటాల సుహాసిని మనోజ్ రావు గారు హుజురాబాద్ పట్టణంలో బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఓపెనింగ్ లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ఎండ్. ఖలీక్ గారు, టౌన్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అమావాస్య సందర్భంగా శివాలయంలో మహిళలచే లక్ష కనకాంబరాలతో అర్చన..

జమ్మికుంట,నీలగిరి వార్త జూన్ 12..

జమ్మికుంటలో అతి పురాతనమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో అధిక జ్యేష్ఠ మాసం మరియు పురుషోత్తమ మాసం సందర్భంగా గత నెల రోజులుగా అన్నపూర్ణ సేవా సమితి మరియు భవాని భజన మండలి మహిళ సోదరీమణుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రదోషకాలంలో అమ్మవార్లకు లలితా సహస్ర పారాయణము మరియు విష్ణు సహస్ర పారాయణము మరియు కుంకుమ పూజలు నిర్వహించబ డుచున్నవి. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుచున్నారు ఈ కార్యక్రమం చివరి రోజైన 15/ 06 రోజున సోమవతి అమావాస్య సందర్భంగా మహిళా సోదరీమణులచే అమ్మవార్లకు లక్ష కనకాంబరం పూలతో అర్చన మరియు లలిత సంపుటి పారాయణం మరియు విష్ణు సహస్ర పారాయణము ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన అర్చలు వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని వారు కోరారు..





# గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ కట్టండి.

కమాన్ పూర్ నీలగిరి వార్త జూన్ 12.

పెద్దమ్మ గుడి కి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ నిర్మించాలని ముదిరాజ్ సంఘం నాయకులు కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పాత ఐబి బంగ్లా గల ప్రాంతంలో గతంలో సమ్మక్క సారలమ్మ, ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం, తోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లను నిర్మించారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరయ్యాయి. దీంతో ఆ ప్రహరీ కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముగ్గు వేసేందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధమయ్యారు. కాగా ఈ ప్రహరీ గోడ నిర్మిస్తే తమకు బోనాలు తెచ్చే సమయంలో ఇబ్బందికరంగా మారుతుందని ప్రహరీ గోడను లోపలి భాగాన జరిపి కట్టుకోవాలని ముదిరాజులు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. కాగా తాను ఈ వినతి పత్రాన్ని తమ పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కందుల ఓదెలు, ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యుడు పిడుగు ఎల్ఐసి సది,నాయకులు జంగిలి కనకయ్య, పిడుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశాం...

## - యాసంగి 2025-26లో 59,342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త



రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి యాసంగి ధాన్యం కొనుగోళు ,, మొక్కజొన్న కొనుగోళ్లు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, మట్టి రవాణా, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ల ప్రవేశాలపై సమ గ్రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధిం చి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ను వంద శాతం పూర్తి చేసిన ట్లు తెలిపారు. జిల్లాలో 59, 342 మంది రైతుల నుంచి 4.35 లక్షల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేసి రూ.1,031 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే 93 శాతం చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలి పారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక వరి కొనుగోలు అని పేర్కొంటూ, 2024-25 యాసంగి సీజన్‌లో 4.01 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరగగా, ఈసారి 4.35 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నట్లు తెలిపారు. సీఎం ఆర్ బియ్యం సరఫరాలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌లో 100 శాతం, రబీలో 95 శాతం, 2025-26 ఖరీఫ్‌లో 39 శాతం, రబీలో 8 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తయినట్లు పేర్కొన్నారు. ప్ర భుత్వ మార్గదర్శకాల మేరకు డిఫాల్ట్‌లో ఉన్న 10 రైస్ మిల్లులకు బకాయిలు చెల్లించి, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన అనంతరం మాత్రమే ధాన్యం కేటాయించి నట్లు తెలిపారు. ధాన్యం రవాణాకు రోజుకు సుమారు 600 వాహనాలను వినియో గించామని, మొత్తం 1.15 కోట్ల గన్నీ సంచులు ఉపయో గించినట్లు తెలిపారు. జిల్లాలో ని రైస్ మిల్లుల్లో 6.90 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామ ర్థ్యం అందుబాటులో ఉండగా, అవసరాన్ని బట్టి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, కుమురంభీం ఆసిఫాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో కూడా అదనపు నిల్వ స్థలాన్ని వినియోగిం చినట్లు తెలిపారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్ లో 18,191 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, తొమ్మిది కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 26 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూ.63.40 కోట్ల విలువైన మొక్కజొన్న కొనుగోలు చేయగా, ఇప్పటికే రూ.14.84 కోట్ల చెల్లింపులు చేసినట్లు చెప్పారు. మొక్క జొన్న నిల్వ కోసం 29 వేల మెట్రిక్ టన్నుల స్థలాన్ని గుర్తించామని తెలిపారు. రికా ర్డు స్థాయిలో కొనుగోళ్లు జరిగినప్పటికీ పలు సవాళ్లు ఎదురయ్యాయని కలెక్టర్ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల కారణంగా హమా లీల కొరత, అదే సమయంలో యూరియా నిల్వలు రావడం, ఎఫ్‌సీఐ గోదాముల్లో కార్మికు ల కొరత వంటి సమస్యలను అధిగమించి కొనుగోళ్లు విజయ వంతంగా పూర్తి చేశామని చెప్పారు. రైతులకు ఎక్కడా కోతలు పడకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. మంథని ప్రాంతంలో మహారాష్ట్ర నుంచి వచ్చిన మూడు లారీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సంబంధిత కొనుగోలు కేంద్రాలపై విచారణ కొనసాగుతోందని, బాధ్యులపై చర్యలు తీసుకుం టామని చెప్పారు. తదుపరి నుంచి ఆయా కేంద్రాల్లో మార్పులు చేపడతామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కొత్త ప్రక్రియ కాదని, 2002లో చివరిసారిగా నిర్వహించగా ప్రస్తుతం స్వాతంత్ర్యం అనంతరం ఎనిమిదోసారి ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఓటర్లలో సుమారు 80 శాతం మందిని 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని, ఇంకా 1.80 లక్షల మంది ఓటర్ల వివరాల పరిశీలన మిగిలి ఉందన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యు మరేషన్ ఫారాలు సేకరిస్తారని, అవసరమైన ఆధారాలను జతచేసి సమర్పించాలని సూచించా రు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పో కుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ప్రతి బుధవారం ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావే శాలు నిర్వహిస్తూ మొత్తం ప్రక్రియను పారదర్శకంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇటుక బట్టీలకు ఎనిమిది చెరువుల నుంచి 13,250 ట్రిప్పుల మట్టి రవాణాకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వసూలు చేసిన రుసుమును ఆయా ప్రాంతాల అభివృద్ధి పనులకు వినియోగిస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ అవసరాల కోసం ఉచితంగా మట్టిని వినియోగించుకోవ చ్చని తెలిపారు. మట్టి దుర్వినియోగం జరగకుండా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలో 72 ఎకరాల ప్రభుత్వ భూమిని, నరసింగాపూర్‌లో 48 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తం చేసినట్లు తెలిపారు. ముత్తారం ప్రాంతంలో కూడా భూముల స్వాధీనం కోసం చర్యలు కొనసాగుతున్నాయ ని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఎవరూ ఆక్రమిం చవద్దని, ఆక్రమణల ను తప్పనిసరిగా తొలగిస్తామ ని హెచ్చరించారు. పెద్దపల్లి, రామగుండం ఏటీసీలలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఈ కోర్సుల ద్వారా అనేక మంది విద్యార్థు లు మంచి ఉద్యోగ అవకాశా లు పొందారని తెలిపారు. మంథనిలో మరో ఏటీసీకి అనుమతి లభించిందని, భూమి కేటాయింపు పూర్తై త్వరలో పనులు ప్రారంభమ వుతాయ ని వెల్లడించారు. అ నంతరం మీడియా ప్రతినిధు లు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో గులాబీ శ్రేణుల సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం





## భారీగా తరలివచ్చిన కార్యకర్తలు,జనం..

జమ్మికుంట, నీలగిరి వార్త జూన్ 12..

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మి కుంట పట్టణం ఎంపీఆర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, (SIR) ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం ఘన విజయవంతమైంది. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు , మాజీ మంత్రి జీవన్ రెడ్డి , హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, , ఎర్రోళ్ల శ్రీనివాస్ , గెల్లు శ్రీనివాస్, తదితరులు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలం గాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమా నానికి ప్రతీకగా బిఆర్ఎస్ పార్టీ నిలిచి ఉందన్నారు. తెలంగాణ సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగు లోనూ బిఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థా యిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుం టున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటు ందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీ బలం అని, వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సీడ్ వరి, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, మక్క కొను గోళ్లు, యూరియా సరఫరా, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దళితబంధు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించకుండా ప్రజలను నిరాశపరచడం బాధాకరమన్నారు. అలాగే హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడానికి బిఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, హరీశ్ రావు ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామని గుర్తుచేశారు. తెలంగాణలో సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం... తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు నమ్ముతున్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు...

# టు బిహెచ్కె కాలనీల పేద పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య







### కలెక్టర్ ఆదేశాలతో దమ్మాయిగూడ శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు

### అడ్మిషన్ పత్రాలు అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వాసుపతి ప్రణీత

**దమ్మాయిగూడ, నీలగిరి వార్త**

తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల నిరంతర కృషి ఫలితంగా మేడ్చల్ జిల్లాలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య లభించేలా అడుగులు పడ్డాయి. విద్యా హక్కు చట్టం-2009 ( ఆర్టీఈ) ప్రకారం పేద పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25% ఉచిత సీట్లు కేటాయించాలని కోరుతూ జాయింట్ యాక్షన్ కమిటీ గత నెల మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది.?దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. జిల్లాలోని 20 డబుల్ బెడ్‌రూమ్ సముదాయాల చుట్టుపక్కల ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ని ప్రశ్నించారు. ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించడంతో, డీఈవో జిల్లాలోని 15 మంది మండల విద్యాశాఖాధికారులకు (ఎంఈఓ) గత నెల 21/05/2026న సర్క్యులర్ జారీ చేశారు.?కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో, ఈరోజు దమ్మాయిగూడలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం స్పందించి ఐదుగురు పేద విద్యార్థులను తమ పాఠశాలలో ఉచితంగా చేర్చుకుంది. ఈ కార్యక్రమానికి దమ్మాయిగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ వాసుపతి ప్రణీతు ముఖ్య అతిథిగా విచ్చేసి, పిల్లలకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద పిల్లల చదువుకు విద్యా హక్కు చట్టం ఎంతో దోహదపడుతుందని, దీనిని అమలు చేయడం అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థుల కోసం కృషి చేసిన కమిటీ సభ్యులను ఆమె అభినందించారు.?ఈ కార్యక్రమంలో తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ టు బిహెచ్కె జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ సందీప్, సెక్రటరీ జంగిలి శివకుమార్, ఇతర డైరెక్టర్లు, కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోతూర్ వై-జంక్షన్ అండర్‌పాస్‌ను పరిశీలించిన డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్

### వర్షాకాల సన్నద్ధతపై అధికారులకు కీలక ఆదేశాలు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

జాతీయ రహదారి-44పై కోతూర్ వై-జంక్షన్ అండర్‌పాస్ వద్ద వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వ సమస్యలను పరిశీలించేందుకు ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) శివమ్ ఉపాధ్యాయ్, ఐపీఎస్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో షాద్‌నగర్ ట్రాఫిక్ సిబ్బందితో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు. తనిఖీ సందర్భంగా అండర్‌పాస్ నిర్మాణం భారీ వర్షాలకు నీటి నిల్వకు అనుకూలంగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలు, తక్కువ ఎత్తు వాహనాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని గుర్తించారు. డ్రైనేజీ వ్యవస్థలో మట్టి, నిర్మాణ వ్యర్థాలు, తాత్కాలిక కాంక్రీట్ అడ్డంకులు నీటి పారుదలపై ప్రభావం చూపుతున్నట్లు గమనించారు. అలాగే బహిర్గతమైన యుటిలిటీ కేబుళ్లు, కొనసాగుతున్న నిర్మాణ మార్పులు కూడా భద్రతాపరమైన ఆందోళ నలు కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు డ్రైనేజీ కాలువలను తక్షణమే శుభ్రపరచి వర్షపు నీరు వేగంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, శాశ్వత బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులకు నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరినప్పుడు వెంటనే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, ఎన్‌హెచ్‌ఏఐ అత్యవసర బృందాలతో సమన్వయం చేసుకుని నిలిచిపోయిన వాహనాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. ప్రజలకు సూచనలు వర్షాకాలంలో నీటి లోతు తెలియని అండర్‌పాస్‌లలో వాహనాలను



నడపవద్దని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన అండర్‌పాస్‌లను పూర్తిగా నివారించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. లేన్ క్రమశిక్షణ పాటించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. అలాగే వర్షాకాలంలో ప్రయాణానికి ముందు వాహనాల బ్రేకులు, వైపర్లు, హెడ్‌లైట్లు, టెయిల్‌లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని ట్రాఫిక్ పోలీసులు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం..

### ఉషాముళ్లపూడి కమాన్ నుండి గాజుల రామారం వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ ల రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి..

### పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ ల రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషాముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని , రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్



మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్ల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ సాయిబాబా చే నోట్ బుక్స్ పంపిణీ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మధురా నగర్ కాలనీ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరి శెట్టి సాయిబాబా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థులకు టెక్ట్స్ బుక్ లు పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు టెక్స్ట్ బుక్ లు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. సమాజంలో మంచిగా మెలుగుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానాచార్యులు శ్రీనివాసులు, మరియు సభాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ప్రవీణ్ ముదిరాజ్, రమేష్ గౌడ్ మరియు కళాశాల అధ్యాపక ఆధ్యాపాకేతర బృందం పాల్గొన్నారు.



## మియాపూర్‌లో ఆదిలక్ష్మి ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవం.

### ముఖ్య అతిథిలుగా పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్, తాండ్ర రాంచందర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్‌లో నూతనంగా ప్రారంభమైన ఆదిలక్ష్మి ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్, మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయనతో పాటు మియాపూర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రాంచందర్ గౌడ్ హాజరయ్యారు.ఆదిలక్ష్మి ఫుడ్ కోర్ట్ యాజమాన్యం ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో నూతన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న యాజమాన్యానికి యలమంచి ఉదయ్ కిరణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, వారి కృషి, పట్టుదలను అభినందించి శాలువాతో సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో నాణ్యత, వినియోగదారుల విశ్వాసం మరియు సేవాభావం విజయానికి మూల సూత్రాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ ప్రాంతానికి చెందిన , ప్రముఖులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, చంద్రమౌళి , వెంకటేష్ , రత్నాచారి తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తూ ఆదిలక్ష్మి ఫుడ్ కోర్ట్ మరింత అభివృద్ధి చెంది విజయవంతంగా ముందుకు సాగాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఆకాంక్షించారు.



## కేటీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్..

### మలేషియా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వక భేటీ..

### పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వివరణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శేరిలింగంపల్లి ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయ్యారు. మలేషియా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా కలిసి ఆయనకు చిర్రా రవీందర్ యాదవ్ మొక్కను బహుమతిగా అందించారు. అనంతరం మలేషియా పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ సుధీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మారిన రాజకీయ పరిస్థితులను సైతం కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పలు డివిజన్ లోని పార్టీ సమస్యలను సైతం కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీకి తిరుగులేదని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. కేటీఆర్ మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని గెలిపించుకొని తీరుతామని చెప్పారు. మరోవైపు అన్ని డివిజన్ లోనూ భారాస జెండాను ఎగరవేస్తామంటూ చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



# అనుమతి లేకుండా మట్టి తరలింపు తరలింపు: కలెక్టర్‌కు బీజేపీ ఫిర్యాదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలో అక్రమ మట్టి తవ్వకాలురంగంలోకి దిగి పరిశీలించిన మైనింగ్ ఏడీ భనిభూషణ్ రెడ్డితాళ్లపూడి మండలం పరిధిలోని పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం గ్రామాల్లో ఉన్న కొండలను కొంతమంది వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వేస్తూ, మట్టిని తరలిస్తున్నారని తాళ్లపూడి మండల బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ ఆరోపించారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామాల్లోని సహజ వనరులైన కొండలను గుల్ల చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ అక్రమ మట్టి రవాణాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.రంగంలోకి దిగిన మైనింగ్ అధికారులుబీజేపీ నాయకుడి ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తక్షణమే స్పందించారు. ఈ వ్యవహారంపై మైనింగ్ ఏడీ (అసిస్టెంట్ డైరెక్టర్) భనిభూషణ్ రెడ్డితో పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో మాట్లాడి, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఆదేశించారు కలెక్టర్ ఆదేశాలతో మైనింగ్ ఏడీ భనిభూషణ్ రెడ్డి వెంటనే అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న తాళ్లపూడి మండల పరిధిలోని కొండల ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న తవ్వకాలను, మట్టి తరలింపును పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. ఈ అక్రమ తవ్వకాలపై పూర్తి నివేదికను సిద్ధం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.





# పలు ప్రజా సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన తోట

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం పంచాయతీ లో 5 వ వార్డ్ లో 8 లక్షల 50 వేలు రుపాయలు మండల పరిషత్ నిధులు తో సెంక్షన్ అయినా డ్రైన్ ని 5 లక్షలు పని చేసి 3 లక్షలు 50 వేల రూపాయలు పని చెయ్యని కారణంగా అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున కారణం గా పెద్దేవం మాజీ ఉప సర్పంచ్ తోట రామకృష్ణ దీన్ని మీద పెద్దేవం ప్రజలు తరుపున అలానే పెద్దేవం గ్రామంలో వైరస్ తో చనిపోయిన 40 గేదెలు పాడి రైతులకు ఆర్థిక సహాయం చేయాలని తాళ్లపూడి మండలం లో మద్యం షాప్ లో బాటిల్ పై 20 రూపాయలు ఎక్స్ట్రా అమ్ముతున్న కారణంగా మరియు వాళ్ళ టైం 2 సంవత్సరాలు కాల అక్షన్ పరిమితి అయిపోయిన సందర్భంగా మళ్లీ అక్షన్ వేయాలి మద్యం ఎమ్మార్పీ ధరలు కి అమ్మాలి అని. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం జరిగిన ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.



# విద్యార్థులకు కిట్టులను పంపిణీ చేసిన కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో శ్రీ జి ఎస్ రావు జిల్లా పరిషత్ నందు ఈ విద్య సంవత్సరం పురస్కరించుకుని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టులను శుక్రవారం గ్రామ కూటమి నాయకులు గెడ్డం సాయిబాబా కలిసి విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నాగేంద్రరావు కూటమి నాయకులు బోడపాటి గంగరాజు కోడి శంకరం నామన చిన్న బూరయ్య ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ఐ పంగిడి,దేచర్ల స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించాలి కలెక్టర్ కు జొన్న బాలకృష్ణ వినతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ.పంగిడి దేచర్ల గ్రామాలలోని హిందూ మరియు క్రైస్తవ స్మశాన వాటికల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన కొరకు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప్ కి వినతి అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ మరియు కొవ్వూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ



# మద్యం మత్తులో బైక్ డ్రైవింగ్: యువకుడికి రూ. 10 వేల జరిమానా!

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని చాగల్లు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) కె. నరేంద్ర హెచ్చరించారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం... రాజమహేంద్రవరం పట్టణం, దానవాయిపేటకు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (27) (తండ్రి పేరు మీరా షరీఫ్) మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ చాగల్లు పోలీసులకు పట్టుబడ్డాడు.దీంతో పోలీసులు ముద్దాయిని అదుపులోకి తీసుకుని, శుక్రవారం నిడదవోలు అడిషనల్ సివిల్ జడ్జ్ గౌరవనీయులైన షేక్ ఖ్వాజా రెహమాన్ ఎదుట హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో ముద్దాయి మహమ్మద్ ఇమ్రాన్‌కు 10,వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్ఐ నరేంద్ర పేర్కొన్నారు.

# ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల అదృశ్యం: ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : తండ్రి మందలించాడనే మనస్తాపంతో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఇంట్లోంచి వెళ్ళిపోయిన ఘటన కొవ్వూరు పట్టణంలో కలకలం రేపింది. కొవ్వూరు టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన షేక్ హుస్సేన్ కుమార్తెలు షేక్ బషీరా (16), షేక్ నస్రీన్ (17) స్థానికంగా ఇంటర్మీడియట్ చదువుతున్నారు.
ఈ నెల 11 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో తండ్రి హుస్సేన్ ఏదో విషయమై వీరిద్దరినీ మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలికలు, అదే రోజు రాత్రి కుటుంబ సభ్యులకు ఎవరికీ చెప్పకుండా ఇల్లు వదిలి బయటకు వెళ్లిపోయారు.రాత్రి రౌండ్లలో పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ గాలించారు. ఎక్కడా వారి ఆచూకీ లభించకపోవడంతో చివరకు కొవ్వూరు టౌన్ పోలీసులను ఆశ్రయించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
ఆచూకీ తెలిస్తే సంప్రదించాల్సిన నంబర్లు:ఈ ఇద్దరు బాలికల గురించిన ఎలాంటి సమాచారం లభించినా వెంటనే కింద పేర్కొన్న నంబర్లలో సంప్రదించాలని కొవ్వూరు పట్టణ సీఐ పి. విశ్వం ప్రజలను కోరారు. లిమొబైల్ నంబర్: 9440796622 (టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్) ల్యాండ్ లైన్ నంబర్:లిలి 9154875583



# లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా అరికట్టాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 12నీలగిరి వార్త**

గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో పీసీ పీఎన్‌డీటీ మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఏ, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా. కె.ఎస్. కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసపు పాలనకు రెండేళ్లు తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన చంద్రబాబుకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకట్రావు అన్నారు . చంద్రబాబు 'వెన్నుపోటు' పాలనకు రెండేళ్లు ముగిసిన సందర్భంగా... కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం కొవ్వూరులో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నిరసన ర్యాలీకార్యక్రమంలో భాగంగా తొలుత కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. అనంతరం పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని ముగించారు.ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ, అబద్ధపు మాటలతో గద్దెనెక్కిన చంద్రబాబు పాలనలో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు ప్రస్తుత ప్రభుత్వంలో విద్యార్థులు, రైతులు, మహిళలు సంక్షేమ పథకాలు అందక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొవ్వూరు నియోజకవర్గం పరిశీలకులు గొందేశి శ్రీనివాసులు రెడ్డి కొవ్వూరు పట్టణ, రూరల్ వైఎస్సార్సీపీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, వెంపాటి సురేష్, ప్రముఖ నాయకులు కంటమణి రమేష్ బాబు, సుంకర సత్యనారాయణ, గండ్రోతు సురేంద్ర, జుట్టా ఏడుకొండలు, ఉప్పులూరి సూరిబాబు చౌటుపల్లి వీరన్న లతో పాటు నియోజకవర్గంలోని పలువురు నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జూన్ 12నీలగిరి వార్త**

జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి రెవెన్యూ అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోశుక్రవారం బుల్క్ భూ సమస్యలు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా సర్టిఫికేట్లు జారీ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా కేసులు మరియు ప్రజల నుంచి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బల్క్ భూముల సర్వే జరుగుతున్నదని తెలిపారు. సర్వే లో వేగం పెంచి నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికేట్లు జాప్యం లేకుండా సత్వరం జారీ చేయాలని ఆదేశించారు. ముక్యంగా విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నందున ఆలస్యానికి తావు లేకుండా జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి కాటారం డివిజన్ ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు.

**కమాన్ పూంనీలగిరి వార్త జూన్ 12.**

ప్రభుత్వ కళాశాలలోనే సకల సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తుందని కమాన్ పూర్ మండలం పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. శుక్రవారం పెంచికల పేట్ ప్రాథమికోన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విశిష్టత గురించి ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు షూస్ తదితర వాటిని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠాలు నేర్పడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి శేఖర్, తో పాటు చింతల శ్రీనివాస్ , కొత్తపల్లి సతీష్, నాగరాజు,ఉపాధ్యాయులు శంషుద్దీన్, శంకర్, గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బన్సల్ క్లాసెస్ పర్మిషన్ నో..

## కోచింగ్ సెంటర్ దోపిడి...

## విద్యార్థులారా జాగ్రత్త...

## బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ డిమాండ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్**

కరీంనగర్ పట్టణంలో కార్యాలయంలో బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ మాట్లాడుతూ. .కరీంనగర్‌లో అనుమతులు లేకుండా బన్సల్ క్లాసెస్ నిర్వహణ? నగరంలో బన్సల్ క్లాసెస్ పేరుతో నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్‌కు సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులులేకుండానే కార్యకలాపాలుకొన సాగుతున్నాయన ే ఆరోపణలువినిపిస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి భారీ ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, సంస్థకు అవసరమైన అనుమతులు, భవన భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ క్లియరెన్స్ వంటి అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ నిబంధనలకు అనుగుణంగాఅనుమతులు తీసుకోలేదు. అని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా కోచింగ్ సెంటర్ భవనం అన్ని ప్రమాణాలను పాటిస్తున్నదా అనే అంశంపై కూడా విచారణ జరపాలని తల్లిదండ్రులుకోరుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా సంస్థ నడుస్తున్నట్లు తేలితే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగానే






కార్యకలాపాలునిర్వహిస్తున్నామని చెప్పే అవకాశం ఉంది. ప్రజాప్రయోజన ప్రశ్నలుసంస్థకు అధికారిక అనుమతులు ఉన్నాయా? అగ్నిమాపక శాఖ క్లియరెన్స్ పొందిందాభవననిర్మాణఅనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉన్నాయాఫీజుల వసూళ్లు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరుగుతున్నాయాఈ అంశాలపై సంబంధిత శాఖలు విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది. లేనియెడల బీసీ యువజన సంఘం తరపున కోచింగ్ సెంటర్ ముందు ఆందోళన చేస్తామని పత్రిక ముఖంగాతెలియజేస్తున్నాను.

# సీబీఎఫ్ సీ మెంబర్ కు పద్మశాలి సంఘం సన్మానం

**హుజురాబాద్ రూరల్, జూన్ 12 నీలగిరి వార్త**

హుజరాబాద్ పట్టణంలోని స్థానిక టాప్ రా కార్యాలయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబెర్ గా నియమింపబడిన సబ్బని రమేష్ గారిని పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం అయినది ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ తెలంగాణ ఫిలిం అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజర్ ఒఖీణ సందెల వెంకన్న మాట్లాడుతూ హుజురాబాద్ పద్మశాలి ముద్దుబిడ్డ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ పొందడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు సభ్యుని రమేష్ గారు గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితంగా వారికి ఈ పదవి లభించడం పట్ల హుజురాబాద్ కు గర్వకారణమని తెలియజేయడమే కాకుండా వారి నియామకం వలన హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలియజేసినారు ఇకముందు రమేష్ గారు ఇంతకన్నా రిటర్న్ పైన ఉత్సాహంతో పార్టీతో పాటు సమాజానికి సేవ చేస్తూ అదే విధంగా ఫిలిం బోర్డు మెంబర్గా మంచి చిత్రాలను ఆదరణ లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత వారి పైన ఉందని తెలియజేస్తూ ఫిలిం బోర్డు సెన్సార్ సభ్యుడిగా ఉత్తమ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నాం పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్ బీసీఆజాది ఫెడరేషన్అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్ రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు హుజరాబాద్ డివిజన్ మార్త రవీందర్ కుడికాల ప్రభాకర్ గాలి సమ్మయ్య తాటిపాముల దేవేందర్ కెఆర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్ )**

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మహిళా , శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమన్వయంతో కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం నుండి గీత భవన్ చౌరస్తా వరకు కొనసాగిన ఈ ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రసాద్ లు ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. బాల కార్మికులు లేని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించి, "బాల కార్మికుల రహిత దుకాణం" స్టిక్కర్లను అంటించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ



కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి చంద్రప్రకాశ్ రెడ్డి, సీడీపీఓలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ సిబ్బంది శాంత, తిరుపతి, సాదినేని రమేష్, కార్మిక శాఖ అధికారులు, పోలీసు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటేందుకు స్థలాల పరిశీలన

**హుజురాబాద్ రూరల్, జూన్ 12 నీలగిరి వార్త**

మునిసిపల్ కమిషనర్ గారు పట్టణములోని ఖజ క్యాంపు మరియు ఇప్పల్ నర్సింగాపూర్ నందు గల నర్సరీలను పరిశీలించి, రాబోవు వర్షాకాలంలో పట్టణము నందు మొక్కలు నాటుటకు గాను తగు చర్యలు చేపట్టుటకు ఆదేశించడం జరిగినది. తదుపరి ఇప్పల్ నర్సింగాపూర్ నందు SBM 2.O నిధులతో నిర్మాణ దశలో ఉన్న వే-బ్రిడ్జీ పనులను పరిశీలించి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతముగా నిర్వహించు నిమిత్తం సదరు కాంట్రాక్టు గారికి తెలుపడం జరిగినది. మరియు స్థానిక అవంతీ బార్ ఒ రెస్టా రెంట్ వద్ద గల వరద నీటి కాలువను శుభ్రం చేసి, అట్టి వరద ప్రవాహమును చిలుకవాగులోకి మళ్లించు నిమిత్తము తగు చర్యలు గైకొనుటకు సంబందిత సిబ్బందిని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. కిషన్ గారు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ జి. అభినవ్ గారు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ శ్రీకాంత్ గారు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్ గారు, సానిటరీ జవాన్ శ్రీ ప్రతాప రాజు గారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# మైనర్ బాలికపై జరిగిన అమానుష దాడి ఖండిస్తున్నాం..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్ )**

బాధిత కుటుంబానికి న్యాయం జరగాల్సిన సమయంలో, ఈ ఘోర సంఘటనకు కారకులైన వారిని కాపాడేందుకు కొందరుస్థాని కప్రజాప్రతినిధులు ప్రలోభాలకు గురిచేస్తూ, ఒత్తిళ్లు తీసుకురావడం అత్యంత దారుణమైన, సిగ్గుచేటైన చర్య అని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా శాఖ తరఫునతీవ్రంగాఖండిస్తున్నాము. ఒక చిన్నారి జీవితాన్ని నాశనం చేసిన నేరస్తులకు శిక్ష పడేలా పోరాడాల్సిన ప్రజాప్రతినిధులే, డబ్బులు మరియు ఇతర ప్రలోభాలు చూపించి బాధిత కుటుంబాన్ని రాజీకి ఒప్పించే ప్రయత్నాలు చేయడం మానవత్వానికే మచ్చ. న్యాయం కోసం కన్నీళ్లు కారుస్తున్న కుటుంబం వద్దకు వెళ్లి వారికి అండగా నిలవాల్సింది పోయి, నేరస్తులను రక్షించే ప్రయత్నం చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యతను అవమానపరచడమే. బాధిత కుటుంబం ప్రలోభాలకులొంగకపోవడంతో వారిని భయభ్రాంతులకు గురిచేయడం, మానసికంగా వేధించడం ,కేసునునీరుగార్చేందుకు ప్రయత్నించడం క్షమించరాని నేరం. నేరస్తులను కాపాడే ప్రతి ఒక్కరినికూడాసహనేరస్తులుగానే పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డబ్బుతో న్యాయాన్ని కొనాలని చూసే వారికి ఒక విషయం గుర్తుండాలి – – ఒక కుటుంబం కన్నీటి విలువను ఏ కరెన్సీతోనూ కొనలేరు. ఒక చిన్నారి భవిష్యత్తును నాశనం చేసిన నేరాన్ని ఏ రాజకీయ పలుకుబడి కూడా కప్పిపుచ్చలేదు. ఖమ్మం ఘటనలో బాధితురాలికి పూర్తి న్యాయం జరిగే వరకు, నిందితులతో పాటు వారిని రక్షించే శక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకునే వరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తన పోరాటాన్ని




కొనసాగిస్తుంది. నేరస్తులను కాపాడేవారు కూడా నేరస్తులేప్రలోభాలతో న్యాయాన్ని అడ్డుకోవాలనుకునే వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు! బాధితురాలికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అన్నారు. ప్రెస్ మీట్ లో క్యాదాసి ప్రభాకర్జిల్లా అధ్యక్షులు. మహిళా అధ్యక్షులు కొండ్రా స్వరూప ,జిల్లా ప్రధాన కార్యదర్శి మానాలా నారాయణ,జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రశాంత్,జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు,చొప్పదండి మండల నాయకులు గజ్జల కృష్ణ మురళి తదితరులు పాల్గొన్నారు,

# ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

## -జిల్లా కలెక్టర్ కు విన్నవించిన టీయూడబ్ల్యూజే(ఐజేయూ)

**నీలగిరి వార్త వనపర్తి జూన్ 12:**




వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఒకరికి ఉచిత విద్య, మరొకరికి కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయు ) వనపర్తి జిల్లా, అధ్యక్షులు డి. మాధవరావు, జిల్లా కార్యదర్శి బి. రాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు సమా జానికి నిరంతరం సేవలందిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిజం నమ్ముకొని ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్ట్ ల కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యా ఖర్చులు భారంగా మారుతున్నాయని వివరించారు. 2026-27 విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని వనపర్తి జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లల్లో ఒకరికి ఉచిత విద్య, మరొకరికి కనీసం 50 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ కార్యాలయ ఏవో భాను ప్రకాష్, జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని సంఘం ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి నర్సింహా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ రెహమాన్ యూనియన్ నాయకులు రాజేందర్ ,ధనుష్, నరేష్ గౌడ్, మహేష్ ,కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, గోపాలకృష్ణ, రాజకుమార్ నగేష్, మనోహర్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కు అంతరాయం.

**కమాన్ పూం నీలగిరి వార్త జూన్ 12.**

కమాన్ పూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు శనివారం అంతరాయం ఉంటుందని ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ ఎఇ అశోక్ కుమార్ తెలిపారు. కమాన్ పూర్, సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ లో మరమ్మతులు దృశ్య ఈ అంతరాయం ఏర్పడుతుందని దీనికి గాను పెంచికలపేట, కమాన్ పూర్ పట్టణం, గుండారం రాజా పూర్, జూలపల్లి సిద్ది పల్లె గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని దీనికి గాను వినియోగదారులు సహకరించగలరని కోరారు.



## నేలకొండపల్లి మండలంలో అర్ధరాత్రి నుంచి భారీ వర్షం

**నీలగిరి వార్త నేలకొండపల్లి జూన్ 12.**

నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలో భారీ వర్షం వలన తుమ్మ నాగయ్య ఇంటి ప్రహరీగోడ కూలింది. ఘటనా స్థలాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,గ్రామ పంచాయతీ సర్పంచ్ లావూరి కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తోళ్ళ ఉపేంద్రరావు సందర్శించారు. బాధితులు నిరుపేద కుటుంబానికి చెందిన వారని ప్రభుత్వం నుంచి సహాయం అందింలే చేస్తామని అన్నారు.



## చేనేత కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా.

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ.

మీ ఇంటి బిడ్డను... చేనేత కార్మికులు ఆందోళన చెందవద్దు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ కొత్తవాడలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత సహకార సంఘాల కార్మికులు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొని, వారి దీక్షను విరమింపజేసిన మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను తెలుసుకుని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. చేనేత రంగంపై ఆధారపడిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనే భరోసా మంత్రి కొండా సురేఖ కల్పించారు.త్వరలోనే చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలియజేశారు .





## వార్డుల్లో ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**:నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపాలిటీ 23, 24 ,25,6, వార్డులలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో మంజూరైన ఐమాక్స్ లైకులను ప్రారంభించిన షాదనగర్ ఎమ్మెల్యే శంకర్ గారు, ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్ అగ్గనూర్ విశాల విశ్వం, పెంటయ్య, రాజు నాయక్, కొప్పునూరి ప్రవీణ్ బచ్చలి నరేష్,కో కోఆప్షన్ సభ్యులు సుజీవన్, సయ్యద్ ఖదీర్, లత శ్రీశైలం గౌడ్, ఇంజుమూరు గోపాల్, సాదిక్, చందు లాల్,రవితేజ , సుదర్శన్ ,చందు నాయక్, మున్సిపల్ ఏఈ సాయి కిరణ్ ఇలియాస్, వివిధ కాలనీ వాసులు షబ్బీర్ ,అగ్గనూర్ నందు, అగ్గనూర్ కిట్టు, ప్రవీణ్, రాకేష్, జంగారి రవి, విజయేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, టాప్ సన్ వెంకటేష్ , జైహింద్ రెడ్డి, డిస్కో శీను, కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# ఓటు చోరీ ప్రయత్నాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి.





ఓటర్ల జాబితానే ఎన్నికల విజయానికి తొలి అడుగు.

వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ చేపట్టాలి.

ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం.

ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు ఓటు హక్కు పరిరక్షణకు యోధులుగా పనిచేయాలి.

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ స్థాయి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశంలో వరుసగా నాలుగోసారి కేంద్రంలో అధికారాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బీజేపీ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజల తీర్పుతో గెలిచే పరిస్థితి లేకపోతే, ఓటర్ల జాబితాల ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనే బీజేపీ కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి వచ్చే అవకాశం లేదనే విషయాన్ని గుర్తించిన ఆ పార్టీ, ఏదో ఒక మార్గంలో రాజకీయ లబ్ధి పొందేందుకు ఓటర్ల జాబితాలనే ఆయుధంగా ఉపయోగిస్తోందని అన్నారు. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి దీూా అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రక్రియ పేరుతో అనేక ప్రాంతాల్లో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఓటు వేశాం కదా అనే నిర్లక్ష్యం ప్రమాదకరమని, రేపు జాబితాలో పేరు లేకపోతే ప్రజాస్వామ్య హక్కే కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యసభకు ఒక మహిళను పంపాలని నిర్ణయించిన సందర్భంలో మీనాక్షి నటరాజ్ గారిని చిన్న ఖీ×= పేరుతో అడ్డుకోవడం బీజేపీ మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని విమర్శించారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీ, ఆచరణలో మాత్రం మహిళలకు అడ్డంకులు సృష్టిస్తోందని అన్నారు. అంతేకాకుండా, బ్రెజిల్‌కు చెందిన వ్యక్తులను కూడా భారత ఓటర్లుగా చూపించే పరిస్థితులు ఏర్పడటం ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలకు ఉదాహరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిణామాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని అన్నారు.ఈ అంశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. అది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రయోజనం కోసం కాకుండా, దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికేనని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఓటు హక్కు పరిరక్షణ అంటే రాజ్యాంగ పరిరక్షణేనని చెప్పారు. రాబోయే మూడు నెలల పాటు దీూాలు, దీూాలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పుల సవరణ, అన్యాయంగా తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు."ఓటర్ల జాబితానే ఎన్నికల విజయానికి తొలి అడుగు అని, బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును కాపాడుతూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలి" అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.అనంతరం డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్" ను ఆవిష్కరించి దీూాలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టీపీసీసీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నాగ సీతారాములు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రియాంక అనిల్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగళి వెంకటరాం నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావు, మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, వివిధ పీఏసీఎస్ చైర్మన్లు, మండల, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం – అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత... రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర





భైరవునిపల్లి గ్రామ అభివృద్ధికి రెండున్నరేళ్లలో రూ.19.25 కోట్ల వ్యయం

భైరవునిపల్లిలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం, బుద్ధారంలో రూ.2 కోట్ల వ్యయం తో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**నీలగిరి వార్త నేలకొండపల్లి జూన్ 12:**

నేలకొండపల్లి మండలం లో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం – అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి ముందుగా భైరవునిపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వానికి పేదలకు ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన లేకపోయిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడతలో నియోజక వర్గానికి 2 వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇల్లు అనేది పేదలకు ఆత్మ గౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రతి సోమవారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పారదర్శకంగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని చెప్పారు. 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల వరకు 21 వేల కోట్ల రుణమాఫీ అమలు చేశామని, రైతు భరోసా మొత్తాన్ని ఎకరాకు 12 వేలకు పెంచామని తెలిపారు. నిరుద్యోగ యువత కు 72 వేల ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు.భైరవునిపల్లి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. నందిగామ బ్రాంచ్ కెనాల్ నుంచి అజయ్ తండా వరకు భైరవునిపల్లి క్రాస్ రోడ్డు మీదుగా రూ.4.50 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టామని చెప్పారు. భైరవుని పల్లి బోదులబండ మీదుగా కొనాయి గూడెం వరకు రూ.7.90 కోట్లతో మరో రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు .భైరవునిపల్లి నుంచి నాచేపల్లి వరకు రూ.4.72 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.అలాగే భైరవునిపల్లి నుంచి చెరువుమాదారం వరకు రూ.1.22 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టామని, రూ.60 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. మంచినీటి సరఫరా, సైడ్ డ్రైన్లు, విద్యుత్ తీగల సమస్యల పరిష్కారానికి మొత్తంగా భైరవునిపల్లి గ్రామ అభివృద్ధి కోసం గత రెండున్నరేళ్లలో రూ.19.25 కోట్ల పనులు చేపట్టినట్లు స్పష్టం చేశారు.రాష్ట్రంలో రైతులు పండించిన రికార్డు స్థాయి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసిందని మంత్రి తెలిపారు. కొంత ఆలస్యం జరిగినప్పటికీ మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు తడిసిన ధాన్యాన్ని కూడా స్వీకరించామని చెప్పారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు చివరి గింజ వరకు కొనుగోలు చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు.ధాన్యం కొనుగోలుతో పాటు రైతుల ఖాతాల్లో వెంటనే చెల్లింపులు జమ చేసినట్లు తెలిపారు. రైతులు ఏ పంట పండించినా మద్దతు ధరతో కొనుగోలు చేసిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమేనని పేర్కొన్నారు. పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామంలో 2 కోట్ల వ్యయంతో బుద్ధారం తండా – రాజారాంపేట్ రోడ్డు నుండి లకారం ఏటి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. గత రెండున్నర సంవత్సరాలలో గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.12.39 కోట్లు వ్యయం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందు,మార్కెట్ కమిటీ చైర్మన్ వి సీతారాములు, డిపిఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ పిల్లి, రాంప్రసాద్, ఎంపీడీఓ ఎర్రయ్య, ఏఓ రాధ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# పార్టీకి ద్రోహం చేసిన వారికి గుణపాఠం చెబుతాం.

### పార్టీ కోసం పని చేసేవారిని గుండెల్లో పెట్టుకుంటాం.

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 11, 29 వ డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశాన్ని శుక్రవారం రోజున రామన్నపేట లోని మణిదీప గార్డెన్ నందు నిర్వహించారు


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆశీర్వాదం, దేవుని అనుగ్రహం, కార్యకర్తల కృషి తో 4 సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందడం జరిగింది నాకు ఏ బిజినెస్ లేదు నాకు ఉన్న పనల్లా ప్రజా సేవ తప్ప అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉన్నా అధికారంలో ఉన్నప్పుడు వినూత్న కార్యక్రమాల ప్రజల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశా కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్నా దాదాపు 60 వేల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించా, వైద్య సేవలు అందేలా చూశా రాబోవు రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగురుతుంది ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేశాను పార్టీ మారిన వాళ్ళ విషయంలో కార్యకర్తల అభీష్టం మేరకు నడుచుకుంటాం కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా గతంలో జరిగిన పొరపాటులు పునరావృతం కాకుండా చూసు కుంటాంరాబోవు రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తాను. కొందరు స్వార్థంతో పార్టీలోకి వచ్చి పదవులు పొంది మళ్ళీ పార్టీలు మారొచ్చు, వారితో మాకు పోయింది ఏమీ లేదు20 ఏండ్ల నా ప్రజా జీవితంలో ఏ ఒక్కరోజు ప్రతీకార రాజకీయాలు చేయలేదు, అర్హులు ఏ పార్టీలో ఉన్నా వారికి సంక్షేమం, అభివృద్ధిని చేరువ చేశా పార్టీకి ద్రోహం చేసిన వారికి గుణపాఠం చెబుతాం పార్టీ కోసం పని చేసేవారిని గుండెల్లో పెట్టుకుంటాం కేసులకు భయపడ, మా వారిని వేధించేవారిని వదిలిపెట్టబోము నా హయాంలో ఏ పేద గుడిసెల జోలికి వెళ్ళలేదు, చిరువ్యాపారులను ఇబ్బంది పెట్టలేదు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, నేను పేదల పక్షం కానీ నేడు కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలు మోసం చేస్తోంది, ఇబ్బందులపాలు చేస్తోంది అధికారంలో ఉన్నా లేకున్నా పేదల పక్షాన పోరాడాను,




పోరాడుతా నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకోలేక పోయాము 40 ఏండ్ల నియోజకవర్గ చరిత్రలో పేదలకు పట్టాలిచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది పార్టీలకు అతీతంగా ప్రజా సేవ చేశాను ఇప్పుడు ఈ ప్రభుత్వంలో మా పార్టీ నాయకులను బెదిరిస్తున్నారు నా వెంట, పార్టీ వెంట ఉండే వారిని కచ్చితంగా కాపాడుకుంటా రాబోవు రోజులు మనవే బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేద్దాం సభ్యత్వ నమోదు ఇంచార్జ్, మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పని చేద్దాం, త్వరలో పార్టీ కమిటీలు ఏర్పాటు అవుతాయి పార్టీ సభ్యత్వ నమోదును ఈసారి ఆన్లైన్ లో చేపట్టనున్నాం మనం పోరాట ఉద్యమ పార్టీ గా, అధికార పార్టీ గా, ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా మనం సమర్థవంతంగా పని చేస్తున్నాం ఈ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ పాలన రానున్నది కేసీఆర్ మళ్ళీ రావాలి – వినయన్న మళ్ళీ ఎమ్మెల్యే కావాలి. కాంగ్రెస్ నాయకులు పాలనను గాలికి వొదిలేసి కమిషన్ల మీద పడ్డారు బూత్ లెవల్ ఏజెంట్స్ సమర్థవంతంగా పని చేయాలి తెలంగాణ లో కాంగ్రెస్ పాలన ఫెయిల్ అయ్యింది కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబెర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వద్దిరాజ్ గణేష్, జోరిక రమేష్, నాయకులు రామ్మూర్తి, ఇంచార్జ్ కాయిత రఘువీర్ రెడ్డి, సదాంత్, ప్రసాద్, షఫీ, రాము, రమేష్, చందు, జగన్, శేఖర్, వాసు, వివేక్, ఎలీషా, దివ్య, దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఇంటర్మీడియట్ విద్యలో 50% ఫీజు రాయితీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



Office of the District Intermediate Education Officer
TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION
Hanumakonda District

RC.No. DIEO-HNK/Admissions/2026-27,Date: 11.06.2026

CIRCULAR

Sub: DIEO, Hanumakonda District – Admissions – Fee concession to the children of working journalists studying in recognized Private Unaided Junior Colleges in Hanumakonda District for the Academic Year 2026–27 – Instructions issued – Regarding.

Ref: Representation dated: 11.06.2026 submitted by Sri Anil Kumar Thokala, the State General Secretary, Telangana State Journalists Union (TSJU).

@@@

The State General Secretary, Anil Kumar Thokala, of the Telangana State Journalists Union (TSJU) has represented to this office requesting that fee concession be extended to the children of working journalists (Print & Electronic Media) who are pursuing Intermediate Education in recognized Private Junior Colleges of Hanumakonda District during the Academic Year 2026–27.

In view of the above, all the Correspondents/Managements/Principals of recognized Private Junior Colleges in Hanumakonda District are hereby requested to extend **50% fee concession** to the children of working journalists studying in their institutions for the Academic Year 2026–27, as a welfare measure and in recognition of the services rendered by the journalism fraternity to society.

The managements are requested to consider the request positively and extend the above concession wherever feasible.

The action taken in this regard may be communicated to this office for information and record.

District Intermediate Education Officer,
Hanumakonda District.

To
All the Correspondents/Principals of Recognized Private Junior Colleges, Hanumakonda District.

Copy to:
The State General Secretary, Telangana State Journalists Union (TSJU), Hyderabad.


ఇంటర్మీడియట్ చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కాలేజీలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిధులు చేసిన అభ్యర్థనకు ప్రభుత్వం స్పందించింది. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ హనుమకొండ జిల్లా టీఎస్జేయూ యూనియన్ అధ్యక్షుడు గణపనేని చంద్రశేఖర్ సమర్పించిన వినతిపత్రాన్ని పరిగణలోకి తీసుకున్న ఇంచార్జి వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఇంటర్మీడియట్ విద్య) హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ. గోపాల్ , ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీలలో జర్నలిస్టుల పిల్లల చదువులకు ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై హనుమకొండ జిల్లా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకత్వానికి విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో సాగిపోతున్న ప్రజాప్రభుత్వం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 12:

ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో కళ్యాణలక్ష్మి, సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంపు, గురుకులాల్లో కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పేర్కొన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా సాయాన్ని ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వం వరి కొనుగోళ్లను నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్న మంత్రి, ప్రస్తుత ప్రభుత్వం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తోందన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 75 లక్షల మెట్రిక్



టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా మొక్కజొన్నను కూడా కొనుగోలు చేసినట్లు చెప్పారు. గత ఏడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల వైద్య చికిత్సల కోసం రూ.1,034 కోట్ల సహాయాన్ని అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అంగన్వాడి భవనం ప్రారంభించిన.

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీలని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్ లు ఏర్పాటు చేయబోతున్నామని, డైట్ చార్జెస్ పెంపు, అత్యాధునిక విద్యా ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల విద్యాభివృద్ధికి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. పిల్లలకు పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.






# నేపాల్‌లో జరిగిన దక్షిణాసియా గ్రాస్‌రూట్స్ అసెంబ్లీ సదస్సులో. తెలంగాణ మహిళా పారిశుధ్య వ్యాపారవేత్త బండి మానెమ్మ ప్రసంగం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఫ్రెష్ వాటర్ నెట్‌వర్క్ సౌత్ ఏషియా (ఫ్రీసాచీసా) ఆధ్వర్యంలో 2026 జూన్ 12, 13 తేదీలలో నేపాల్ దేశ రాజధాని ఖాట్మండు నగరంలోని హోటల్ మల్లాలో నిర్వహించిన "గ్రాస్‌రూట్స్ అసెంబ్లీ-- 2026 దక్షిణాసియా సదస్సు"కు స్వయం సహాయక సంఘాల వనరుల వ్యక్తి, కమ్యూనిటీ నాయకురాలు బండి మానెమ్మ ని స్పీకర్‌గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా "లీడింగ్ చేంజ్ -- ఎ ఉమెన్ ఛాంపియనింగ్ శానిటేషన్ ప్రోగ్రెస్" అనే అంశంపై ఆమె తన అనుభవాలను సదస్సులో వివరించారు. స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, క్రమంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాల పట్ల ఆసక్తి అంకితభావంతో పనిచేస్తూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+జీవీజ) పరిధిలో పారిశుధ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆమె సేవలను గుర్తించిన మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ సబ్సిడీతో సెప్టిక్ ట్యాంక్ డీస్లడ్జింగ్ వాహనం కొనుగోలు చేసేందుకు సహకరించగా, మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా సమకూర్చుకుని పారిశుధ్య రంగంలో వ్యాపారవేత్తగా ఎదిగారు. ప్రస్తుతం ఆమె సెప్టిక్ ట్యాంకుల నుండి మురుగు వ్యర్థాలను సురక్షితంగా తొలగించే సేవలను అందిస్తూ, గృహ యజమానులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడం తప్పనిసరి అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా స్థానిక స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాలు అపార్ట్‌మెంట్ యజమానుల సంఘాల సహకారంతో ప్రతి కాలనీలో పారిశుధ్య మెరుగుదల కార్యక్రమాలను నిర్వహిస్తూ పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారు. సదస్సులో మాట్లాడుతూ "మహిళననే భయం లేకుండా నేను ఈ పారిశుధ్య సేవల రంగంలో కొనసాగుతున్నాను. అంకితభావం, నిబద్ధత ఉంటే మహిళలు ఏ రంగంలోనైనా విజయాన్ని సాధించగలరు. ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలి" అని బండి మానెమ్మ పేర్కొన్నారు. నేపాల్‌లో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళా పారిశుధ్య వ్యాపారవేత్తగా ఆమె అనుభవాలను పంచుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని ఫ్రెష్ వాటర్ నెట్‌వర్క్ తెలంగాణ కన్వీనర్, ప్రముఖ సామాజిక కార్యకర్త మండల పరశురాములు తెలిపారు. ఈ సందర్భంగా బండి మానెమ్మ అద్భుతమైన ప్రజెంటేషన్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.







# క్రమశిక్షణ ఉల్లంఘనపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధినీలగిరి వార్త

విధులకు గైర్హాజరైన 8 మంది అంగన్‌వాడీ సిబ్బంది సేవల రద్దు అచ్చంపేట, బల్మూర్, కొల్లాపూర్ ప్రాజెక్టుల్లో శాఖాపరమైన చర్యలు జి.ఓ.ఎంఎస్. నెం.14 నిబంధనల మేరకు కలెక్టర్ ఆదేశాలు అనుమతి లేకుండా దీర్ఘకాలం విధులకు దూరంగా ఉన్న సిబ్బందిపై చర్యలు గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సేవలకు ఆటంకం చ్చంపేట ప్రాజెక్టులో ఇద్దరు అంగన్‌వాడీ సిబ్బంది తొలగింపు బల్మూర్ ప్రాజెక్టులో ఇద్దరు సిబ్బందిపై వేటు కొల్లాపూర్ ప్రాజెక్టులో నలుగురు సిబ్బంది సేవల రద్దు విధుల పట్ల నిర్లక్ష్యానికి ఉపేక్ష ఉండదన్న కలెక్టర్ హెచ్చరిక ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనానికి ప్రాధాన్యం అన్ని శాఖల ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచన క్రమశిక్షణా ఉల్లంఘనలపై భవిష్యత్తులోనూ కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కీలక ప్రకటన

# తనపై ట్రోలింగ్ చేస్తే సహించేది లేదు





## కామారెడ్డి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ వార్నింగ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తనపై ట్రోలింగ్ చేస్తే సహించేది లేదని కామారెడ్డి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ వార్నింగ్ ఇచ్చారు. ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా తనపై జరుగుతున్న ట్రోలింగ్ వెనక షబ్బీర్ అలీ ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.తనపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారంటూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కు శుక్రవారం సుమారు 30 మంది మహిళలతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉదయం నుంచి షబ్బీర్ అలీ అన్న కొడుకు షేరు నాపై అసభ్యంగా ట్రోల్ చేస్తున్నారని, మాటల్లో చెప్పలేని పదాలతో ట్రోల్ చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. షబ్బీర్ అలీని ఉద్దేశించి "ఇంకెన్ని రోజులు మీ అరాచకాలు సాగిస్తారు.. మీకు పని చేయడం చేతకాదు.. చేసే వారిని చేయనివ్వడం లేదు.. పని చేస్తూ యాక్టివ్?గా ఉన్నవాళ్లను టార్గెట్ చేస్తారా' అని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి యువత సేవాభావంతో ముందుకు రావాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మోటివేట్ చేస్తుంటే ఇక్కడ మాత్రం ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. తాను వైస్ ఛైర్? పర్సన్??గా, ఛైర్?పర్సన్?గా ప్రస్తుతం యువ నాయకురాలిగా వృద్ధ మహిళలకు చేయూతనిస్తున్నానని, ఎవరైనా చనిపోతే జీసీఆర్ ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం అందిస్తున్నా మన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పుస్తెమట్టెలు అందిస్తున్నామని, ఇటీవల జాబ్ మేళాతో ఉద్యోగాలు కల్పించామని, ఇందిరమ్మ లబ్ధిదారులకు వంట సామగ్రి అందిస్తున్నామని వివరించారు. 'మీరు రాజకీయాలు చేసుకోండి, చేతనైన సహాయం చేయండి, మీరు చేయరు, చేసే వాళ్లను టార్గెట్ చేస్తారా..?' అని నిలదీశారు. సీనియర్ నాయకుడిగా చెప్పుకునే మీరు ఇలాగేనా చేసేదని, కామారెడ్డిలో కత్తుల దాడికి కారణమైన వారిని వెంటేసుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. గత పన్నెండేళ్లుగా ఆయన కనిపించలేదని, మళ్లీ వచ్చినప్పటి నుంచి అరాచకాలు మొదలయ్యాయని, ఒక హిందూ మహిళగా తనను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. షబ్బీర్ అలీ అన్న కొడుకు షేరు, ఆయన కొడుకు ఇలియాస్, షేక్ ముక్తార్ అనే వ్యక్తుల ద్వారానే ఈ ట్రోలింగ్ జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీని నాశనం చేసిన ఏకైక వ్యక్తి షబ్బీర్ అలీ అని విమర్శించారు. ఇటీవల వైరల్ అయిన ఆడియోలో పీసీసీ చీఫ్, పార్టీ పట్ల, మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలు సరికాదని, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్?పై అనుచిత వ్యాఖ్యలు చేసేది ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉండి ఆడబిడ్డలపై అనుచిత వ్యాఖ్యలు చేయాలని సలహాలు ఇస్తున్నారా అని నిలదీశారు. రాజకీయాల్లో షబ్బీర్ అలీ అన్ ఫిట్ అని, ఆయనకు ప్రభుత్వ సలహాదారుగా కొనసాగే అర్హత లేదని, ఇలాంటి మైండ్ సెట్ ఉన్న వాళ్ళు పార్టీలో ఉంటే పార్టీకి నష్టమని అన్నారు. తనను ఎంత ఇబ్బంది పెట్టినా ఇంకా ముందుకు సాగుతానని, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని, ఇలాంటి వ్యక్తులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఖబడ్దార్ షబ్బీర్ అలీ.. నీ సంగతి చూస్తాం అని హెచ్చరించారు. తమ ఫిర్యాదుపై సరైన న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామని, లేకపోతే రాష్ట్ర మహిళా కమిషన్, క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

# కామారెడ్డి కాంగ్రెస్ నాయకులపై మాజీ మున్సిపల్ చైర్పర్సన్ చేసిన ఆరోపణలను ఖండించిన పట్టణ అధ్యక్షుడు

## కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వ్యాఖ్యలు పార్టీకి నష్టం - బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవిస్తుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆన్లైన్ పత్రికల్లో ప్రచురితమైన వార్త కథనాలను కాంగ్రెస్ పార్టీ తరపున మరియు పట్టణ అధ్యక్షునిగా ఖండిస్తున్నాం.

మహిళలపై, వారిని కించపరిచే విధంగా వార్తలు ప్రచురించిన వారిపై మేము కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖ ను పత్రికాముఖంగా కోరుతున్నాం. మహిళలకు గౌరవం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. అదే విలువలతో మా నాయకుడు షబ్బీర్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న మీకు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి బహిష్కరిస్తే,ఎవరి మీద అయితే మీరు ఆరోపణలు చేస్తున్నారో ఆ నాయకుడే మిమ్మల్ని అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వద్ద తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకొని మహిళగా మిమ్మల్ని గౌరవించి మికు మున్సిపల్ చైర్మన్ గా నియమించి రాజకీయ బిక్ష పెట్టారు.అలాంటి అవకాశం ఇచ్చిన పార్టీ మరియు నాయకుని పైనే ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మీ నీచ రాజకీయాలకు నిదర్శనం.రాష్ట్రంలో ఎక్కడో ప్రచురితమైన వార్తలను లేదా వ్యక్తిగత అభిప్రాయాలను ఆధారంగా చేసుకుని కామారెడ్డి కాంగ్రెస్ నాయకులపై మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఆరోపణలు చేయడం పూర్తిగా అనుచితం.వాస్తవాలకు విరుద్ధంగా, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా పార్టీ నాయకత్వం మరియు కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడం జరుగుతోంది. ఇటువంటి చర్యలు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ నియమావళికి విరుద్ధం. స్వ లాభం కోసం రాజకీయంగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల పై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను వాడుకొని బహిరంగంగా మీడియా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నాయకత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం అత్యంత విచారకరం మరియు



క్రమశిక్షణా రాహిత్యానికి నిదర్శనం.

పార్టీలో ఏవైనా.. విభేదాలు, ఫిర్యాదులు. లేదా అభ్యంతరాలు. ఉంటే వాటిని పార్టీ రాజ్యాంగం ప్రకారం సంబంధిత కమిటీల దృష్టికి తీసుకెళ్లాలి.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందు మీకుటుంబ సభ్యుల పై ఫిర్యాదులు పరిశీలనలో ఉన్న అంశాలను మీడియా ముందుకు తీసుకువచ్చి వ్యాఖ్యలు చేయడం పార్టీ నిర్ణయాలను, వ్యవస్థను మరియు క్రమశిక్షణను ధిక్కరించినట్లే అవుతుంది.అంతేకాకుండా, మీరు చేస్తున్న వ్యాఖ్యలు మరియు కార్యక్రమాలు ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీకి రాజకీయంగా లాభం చేకూర్చే విధంగా ఉండటం వల్ల..మీరు బిఆర్ఎస్ పార్టీకి కొవర్టులుగా పనిచేస్తున్నారనే ఆరోపణలకు బలం చేకూరుతుంది.మీ వ్యవహారశైలి కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే ప్రయత్నంగా కనిపిస్తోందని పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా దెబ్బతీసే విధంగా మీరు చేసిన రాధార ఆరోపణలు పార్టీకి నష్టం కలిగించినట్టేనని మేము భావిస్తున్నాము. అందువల్ల మీ వ్యాఖ్యలు, చర్యలపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమీని కోరనున్నాము. అవసరమైతే అధికారికంగా ఫిర్యాదు కూడా సమర్పిస్తాము.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూమని బాలరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, రెడ్డి నాయక్, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమప్రియ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, మీసాల రమేష్, హనుమాన్ల రవి, భరత్ టింకు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజం విలువలు కాపాడాలి

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శుక్రవారం కామారెడ్డి పట్టజర్నలిస్టులు జర్నలిజం విలువలు కాపాడేలా కృషి చేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పార్శీరాములు కల్యాణ మండపంలో టీయూడబ్ల్యూజ ే(ఐజేయూ) తృతీయ మహాసభలు నిర్వహించారు. అలాగే జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా జర్నలిస్టులు పని చేస్తారని, ప్రస్తుతం పెయిడ్ జర్నలిజంతో విలువలు తగ్గిపోతున్నాయని అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఏది నిజం, ఏది అబద్ధమో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. నిజానిజాలను నిగ్గు తేల్చడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు ఉపయోగపడేలా, వారి సమస్యల పరిష్కారమయ్యేలా వార్తలు ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, కార్యదర్శి రాంనారాయణ, మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి, ప్రముఖ వ్యాపారవేత్త సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కామారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికైన సభ్యులతో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షుడిగా రజనీకాంత్, కార్యదర్శిగా తోట రాజేష్, కోశాధికారిగా ముదాం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సయ్యద్ కౌసర్అలీ, ఎండీ అబీద్, ముదాం శంకర్, బాలయ్య, ఎండీ యూనస్, సహాయ కార్యదర్శులుగా శ్రీనివాస్ రెడ్డి , సాయిప్రసాద్, కే.శ్రీనివాస్




రావు , యు.రామకృష్ణ, లక్ష్మినారాయణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీకాంత్, ఈ.వెంకటేశ్వర్లు, ఇంజమూరి శ్రీనివాస్, కే.గంగాధర్, జే.బాలప్రకాష్, ఎండీ వాజీద్ అలీ, జి.శ్రీనివాస్, మేకల రవి, భవాని ఎన్నికయ్యారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా పి.శ్రీనివాస్, కార్యదర్శిగా బి. సుధాకరౌడ్, కోశాధికారిగా జి. సత్య నారాయణగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంఏ మాజీద్, సహాయ కార్యదర్శులుగా రామేశ్వర్ రావు, ఎన్.సాయిరాం, జే.వీరయ్య, రవీందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా అవునూరి ఆశన్న, ఎండి రజాక్, పోచయ్య, గంగాధర్, బన్సీలాల్, దినకర్, ప్రవీణ్ కుమార్?లు ఎన్నికయ్యారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.1,21,111 విరాళం అందజేసిన శ్రీనివాస్-అరుణ దంపతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డ్ ఏఈఓ శ్రీ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ శ్రీమతి అరుణ దంపతులు రూ. 1,21,111/- (ఒక లక్ష ఇరవై ఒక వేల నూట పదకొండు రూపాయలు) విరాళాన్ని అందజేశారు.

ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన, దేవస్థాన సేవా కార్యక్రమాల విస్తరణకు తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు.విరాళాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవికి అందజేయగా, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారం, దాతల ఉదారతతో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు దాతలు అందిస్తున్న సహకారం దేవస్థాన ప్రగతికి ఎంతో దోహదపడుతోంది.




# కామారెడ్డి పట్టణాభివృద్ధే మా లక్ష్యం

## వర్షాకాలం ముందస్తు చర్యలపై మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల కామారెడ్డి పట్టణంలోని రోడ్లు, కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ వర్షాకాలంలో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కామారెడ్డి మున్సిపాలిటీ ముందస్తుగా నడుం బిగించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డులోని కాకతీయ నగర్ కాలనీ పరిధిలో గల లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీల పూడికతీత, చెత్తాచెదారం తొలగింపు పనులను ఈరోజు జేసీబీలతో ముమ్మరంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. వర్షపు నీరు ఎక్కడా నిలిచిపోకుండా, డ్రైనేజీలు సాఫీగా సాగేలా రూ. 2.70 లక్షల రూపాయలుతో వివిధ వార్డు లలో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాంశెట్టి హర్షిత, అంజాద్, గణేష్, రామ్మోహన్, నిట్టు గంగాధర్, మోతిలాల్, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డి ఈ హన్మాంతారావు, భూపతి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ గారి సొంతం

**అత్యధిక ప్రజాదరణ ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నే**

**భారత్ ను విశ్వ గురువుగా నిలబట్టడమే ఆయన సంకల్పం**

**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆయన నాయకత్వంలో అత్యధిక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది అదే విధంగా తెలంగాణ లో కూడా అధికారంలోకి వస్తుంది.నరేంద్ర మోదీ ప్రధానిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అత్యధిక కాలం ప్రధానిగా పని చేసిన రికార్డు మోదీ సొంతం అని, దేశ లో అత్యధిక ప్రజాదరణ ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ నే అని అన్నారు. భారత్ ను విశ్వ గురువుగా నిలబట్టడమే ఆయన సంకల్పం అని అందుకు ఆయన అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో అత్యధిక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది అదే విధంగా తెలంగాణ లో కూడా అధికారంలోకి



వస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇంద్రసేన రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, కౌన్సిలర్ లు లక్ష్మారెడ్డి, భాను, వంశీ, అరవింద్ , నాయకులు రవీందర్, సంతోష్ రెడ్డి, వేణు, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# భూంపల్లి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ అధికారులు

**నేలకు దగ్గరగా వేలాడుతున్న తీగలతో ప్రాణభయం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

పొలాల్లో పని చేయాలంటే భయం పశువులను మేపాలంటే వణుకు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందించని విద్యుత్ శాఖ అధికారులు. ప్రమాదం జరుగక ముందే చర్యలు తీసుకోవాలని రైతుల వేడుకకామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలాల మధ్యగా వెళ్లే విద్యుత్ లైన్ ప్రస్తుతం గ్రామ రైతులకు. కూలీలకు. పశువులకు ప్రాణహానిగా మారాయి. పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు సాధారణ ఎత్తులో కాకుండా కేవలం నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తులోనే వేలాడుతూ ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోఅని గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతులు ప్రతిరోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పొలాలలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వ్యవసాయ భూములు మీదిగా వెళ్లే విద్యుత్ తీగలు కిందికి వంగిపోవడంతో ప్రస్తుతం అవి మనుషుల ఎత్తుకు సమీపంగా మారాయని రైతులు చెప్తున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాల్లో తిరిగే రైతులు కూలీలు మాత్రమే కాకుండా పశువులను మేపడానికి వెళ్లే గ్రామస్తులు కూడా తీవ్ర భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు ముఖ్యంగా గేదెలు మేకలు ఎద్దులు వంటి పశువులు విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లే పరిస్థితి ఏర్పడడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోఅని ఆందోళన గ్రామమంతా నెలకొంది. గ్రామ రైతులు చెబుతున్న వివరాల ప్రకారం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది వర్షాలు పడే సమయంలో తీగలు మరింత కిందికి వంగే ప్రమాదం ఉందని. తడి నేల కారణంగా విద్యుత్ ప్రసరణ పెరిగి మనుషులు. పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు పొలాల్లో పనిచేస్తున్న సమయంలో చిన్న పొరపాటు జరిగిన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూంపల్లి గ్రామ రైతులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించాలని. తీగలను సరిచేయడం లేదు స్తంభాలను బలపరచడం వంటి పనులు మాత్రం చేపట్టడం లేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు ప్రమాదం జరిగాక స్పందించడం కాదు ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లో గడుపుతున్నారు.ట్రాక్టర్లు. వ్యవసాయ పరికరాలు గడ్డి మోసే వాహనాలు తీసుకెళ్లేటప్పుడు కూడా ఈ విద్యుత్ తీగలు తీవ్ర ఇబ్బందిగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు ఎత్తయిన వ్యవసాయ యంత్రాలు తీగలకు తగిలే ప్రమాదం ఉండడంతో ప్రతిసారి భయంతోనే పనులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం





చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ మేము పొలాలకు వెళ్లాలంటే భయపడుతున్నాం.గేదెలను మేపడానికి తీసుకెళ్లినా గుండెల్లో భయం వేస్తుంది. చిన్నపిల్లలు పొలాల దగ్గరికి వెళ్లిన ఆందోళనగా ఉంటుంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ పెద్ద ప్రమాదం జరుగుతే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? గ్రామస్తులు కూడా విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించకపోవడం బాధాకరం పేర్కొన్నారు గ్రామంలో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని. కనీసం ఇప్పుడు అయినా అధికారులు స్పందించి విద్యుత్ లైన్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు గ్రామ ప్రజలు రైతులు ప్రభుత్వాన్ని మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను వేడుకుంటూ భూంపల్లి గ్రామంలోని నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి సరైన ఎత్తుకు ఎత్తాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని. పాడైన తీగలను మార్చాలని. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి రైతులు. కూలీలు. గ్రామ ప్రజలు. పశువుల ప్రాణాలను కాపాడాలని భూంపల్లి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ప్రస్తుతం వ్యవసాయ క్షేత్రంలో నెలకొన్న ఈ పరిస్థితి చూసి ప్రజలు తీవ్ర భయాందోళనలతో జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగే ముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందంజ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





తెలంగాణకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యం.. రైల్వేలు, పారిశ్రామిక ప్రాజెక్టులతో వేగవంతమైన అభివృద్ధి–డా. చెన్నమనేని వికాస్ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చెన్నమనేని వికాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోదీ పాలనలో దేశవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన రంగాల్లో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు.దేశంలో 58 కోట్లకు పైగా జనధన్ ఖాతాలు ప్రారంభించడం ద్వారా ఆర్థిక చేరికను విస్తరించారని, 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాల పంపిణీతో పాటు ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించారని తెలిపారు. అలాగే 4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం, హర్ ఘర్ జల్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సదుపాయాలు అందించామని చెప్పారు.రైతుల సంక్షేమం కోసం పీఎం–కిసాన్, పీఎం ఫసల్ బీమా, పీఎం కుసుమ్ వంటి పథకాలను అమలు చేశారని, యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముద్ర యోజన, స్కిల్ ఇండియా, పీఎం విశ్వకర్మ, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు దోహదపడ్డాయని వివరించారు. మహిళల సాధికారత కోసం ఉజ్వల యోజన, బేటీ బచావో–బేటీ పడావో, సుకన్య సమృద్ధి వంటి పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.భారత్ ప్రస్తుతం ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా, మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఎదిగిందని పేర్కొన్నారు. వందే భారత్ రైళ్లు, గ్రామీణ రహదారులు, మెట్రో విస్తరణ, భారత్‌మాల వంటి ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. జీఎస్‌టీ, యూపీఐ, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందనితెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, 2026–27 సంవత్సరానికి రూ.5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించిందన్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్లకు పైగా రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వరంగల్ పీఎం మిత్ర టెక్స్టైల్ పార్క్, జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రామగుండం ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్, సమ్మక్క–సారక్క గిరిజన విశ్వవిద్యాలయం వంటి సంస్థలు తెలంగాణకు కేంద్రం అందించిన ముఖ్యమైన కానుకలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాడి సురేందర్, కౌన్సిలర్లు మావిండ్ల అమర్ లక్ష్మీరాజం, వంగల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, పట్టణ జనరల్ సెక్రటరీ వివేక్, చందుర్తి మండల అధ్యక్షుడు విజేందర్, రూరల్ అధ్యక్షుడు పరమేష్, అర్బన్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి, రామచందర్, వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మనోజ్, రాజ్‌కుమార్, హన్మండ్లు, నరేష్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ నూతన ఉపాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ ఆయన చేత ఈ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు టీజీ వెంకటేష్ మరియు మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ నూతన ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక జ్ఞాపికను (మెమంటో) బహూకరించి ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సమాజ సేవలో కైలాస్ శ్రీనివాసరావు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.






## తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ నూతన ఉపాధ్యక్షులుగా కైలాస్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ ఆయన చేత ఈ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు టీజీ వెంకటేష్ మరియు మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ నూతన ఉపాధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక జ్ఞాపికను (మెమంటో) బహూకరించి ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సమాజ సేవలో కైలాస్ శ్రీనివాసరావు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.





## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారికి విద్యలో ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పిల్లీ బాబురావు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపన నుంచే పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ట్రస్ట్ కృషి చేస్తుందని చెప్పారు. సమాజంలో ఉన్న దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఇంకా ఎక్కువ మంది పేద విద్యార్థులకు సహాయం చేయగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి దాతలు ఇట్టే పూజ గారి పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. దాతల సహకారంతో అతి త్వరలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ స్థాపకులు ఎద్దండి రాజు సరళ, మల్కాపురం ప్రశాంత్,వాసాల హరిప్రసాద్, గోటే నవీన్, తదితరులు పాల్గొననున్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మైనర్ రిపేర్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న మైనర్ రిపేర్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తన చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతిరోజూ సంబంధిత కళాశాలలను సందర్శించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బాన్సువాడ డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ అంజయ్య, కామారెడ్డి డివిజన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై బిఎల్ఏ లకు అవగాహన కార్యక్రమం

సచిన్ సావత్.

కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పాటు పడుతుంది..

ఆనాడు దేశ స్వంతరం కోసం పోరాటం చేశారు..

మళ్ళీ నేడు మరో స్వతంత్ర ఉద్యమం కోసం పోరాటం చేయాలి..

12 సంవత్సరాల నుండి నరేంద్ర మోదీ దేశానికి చేసింది ఏమి లేదు..

మోదీ అభివృద్ధి పక్కన పెట్టి అనునిత్యం రాజకీయాలు చేస్తున్నారు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావత్ మున్నూరు కాపుకార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మహాలింగేశ్వర గార్డెన్స్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై బిఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం..ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావత్,మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,పిసిసి పరిశీలకులు గోపిశెట్టి రాఘవేందర్ , జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు తుమ్ మధు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ప్రజా ప్రదినిధులు ప్రా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు నెహ్రూ తో మోదీ పోల్చుకోవడం విడ్డూరం..నెహ్రూ దేశాన్ని అభివృద్ధి చేశారు..గతంలో దేశంలో రాజులు వచ్చారు పోయారు..మోదీని కుడా ఇంకా కొన్ని రోజుల్లో మరిచిపోతాయి..బీజేపీ మోదీ ఓట్లను తారుమారు చేస్తున్నారు..మోదీ ఓట్ల చోరీ మానేసి దేశంలో అభివృద్ధి పై దృష్టి పెట్టాలి..ఇందిరమ్మ దేశంలో అనేక విప్లవాలు తీసుకొచ్చారు..పనికి ఆహార పథకం వంటి ఎన్నో పథకాలు తీసుకోవచ్చారు..మోదీ ఈడి, సీబీఐ నమ్ముకొని పరిపాలన చేస్తున్నారు..మీనాక్షి నటరాజన్ సీటు బీజేపీ వారు చోరీ చేశారు..బీజేపీ మోదీ ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు..బెంగాల్ రాష్ట్రాల్లో ఓట్ల పెద్ద ఎత్తున తొలగించారు.బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు..హిందూ ముస్లిం గొడవలు పెట్టాలనీ చూస్తున్నారు..దీూా లు అప్రమంతగా ఉండాలి..ప్రతి దీూా ఇంటి ఇంటికి తిరగాలి..మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కృషి చేయాలి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు ప్రతి ఒక్కరూ ఒక సైనికుల వలె పనిచేయాలి...

# తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నాం.

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో.

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన.

సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన.

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**





గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ యందు ఆత్మకూర్, గుడేప్పాడ్, అక్కంపేట, కటాక్షపూర్,కొత్త గట్టు, మల్కపేట, అగ్రం పహాడ్, నీరుకుల్లా, పెంచికలపేట, చౌలపల్లి, లింగమడుగు పల్లి, నాగయ్య పల్లి గ్రామాలకు చెందిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పెద్దాపురం గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూనే, మరోవైపు ఆర్టీసీ సంస్థకు సైతం మంచి ఆర్థిక బలాన్ని చేకూరుస్తోంది అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం,అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. గ్రామాల్లోని సి సి రోడ్లు,సైడ్ డ్రైనేజ్ పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అలాగే కోతుల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇటీవల పెద్దాపూర్ గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు శంకుస్థాపన చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) పేరిట ప్రత్యేక మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది అన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జెస్ పెంచామన్నారు.







# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలానికి చెందిన కొంతం అవశీతిక అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల ాూజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు పనులు ప్రారంభం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూన్ 12.**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్ పూర్ గ్రామం లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు అట్టహాసంగా ఉప్పులేటి శ్రీలత-శంకర్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కి కొబ్బరికాయ కొట్టి పనులు సర్పంచ్ జూపాక మమత-శ్రీనివాస్, అంతర్గం మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బరపటి తిరుపతి పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా ఎక్లాస్ పూర్ గ్రామంలో మరో ముందడుగు పడింది. గ్రామ పరిధిలోని ఉప్పులేటి శ్రీలత- శంకర్ కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా, నేడు స్లాబ్ పనులను గ్రామ సర్పంచ్ జూపాక మమత-శ్రీనివాస్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్,బరుపటి తిరుపతి శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టిప్రారంభించారు. లబ్ధిదారురాలు ఉప్పులేటి శ్రీలత-శంకర్ ఇంటి నిర్మాణ పనులు వేగవంతం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జూపాక మమత -శ్రీనివాస్, ఉప్ప సర్పంచ్ లగిశెట్టి రాకేష్ లు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృషి తో ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రతి పేదవానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే మా సంకల్పమని , గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం అని సర్పంచ్ పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా నాణ్యత తగ్గకుండా చూసుకోవాలని, సకాలంలో పనులు పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని అధికారులకు, మేస్త్రీలకు సర్పంచ్ జూపాక మమత- శ్రీనివాస్ ఉప్ప సర్పంచ్ లగిశెట్టి రాకేష్ లు సూచించారు. అనంతరం సొంతింటి కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందనీ,పనులను పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తున్న సర్పంచ్ కి కృతజ్ఞతలనీ లబ్ధిదారులు ఉప్పులేటి శ్రీలత-శంకర్, అన్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపాక మమత- శ్రీనివాస్, అంతర్గాం మండల ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు,ఉప సర్పంచ్ లగిసెట్టి రాకేష్, లబ్ధిదారురాలు ఉప్పులేటి శ్రీలత -శంకర్ కుటుంబ సభ్యులతో పాటు, గ్రామ పంచాయతీ, కార్యదర్శి రమేష్,ప్రజ ప్రతినిధులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.